www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 22 ఆగస్టు 2023



అర్జీదారులకు సత్వర పరిష్కారం

కడప : ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారులకు సత్వర పరిష్కారాన్ని అందించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుంచి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సిపిఒ వెంకట రావు, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ వీరన్న, ఎల్‌డిఎం దుర్గా ప్రసాద్, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాస రెడ్డి, హౌసింగ్ పీడీ కృష్ణయ్య, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య పాల్గొన్నారు.



నత్తనడకన వాటర్‌గ్రిడ్

- మే నెలతో ముగిసిన గడువు
- 60 శాతం పనులు పెండింగ్
- డిఐ పైప్‌లైన్ ఏర్పాటులో మీనమేషాలు
- వచ్చే ఏడాదికి పూర్తి కావడమూ గగనమే



నిర్మాణంలో ఉన్న వాటర్ గ్రిడ్‌కు సంబంధించిన ట్యాంక్

పులివెందుల వాటర్‌గ్రిడ్ పథకం నత్తనడకన సాగుతోంది. 2021 మే 21న రూ.460 కోట్ల కాంట్రాక్టును మేఘా ఇంజినీరింగ్ సంస్థ దక్కించుకుంది. ఈ ఏడాది మే నాటికి పనులు పూర్తి చేస్తామని ఒప్పందం కుదుర్చుకుంది. ఆమేరకు గడువు ముగిసే నాటికి 40 శాతం పనులు పూర్తి చేయలేకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇదిలాఉండగా తాజాగా డిఐ పైప్‌లైన్ ఏర్పాటులో మీనమేషాలు లెక్కిస్తోంది. పైప్‌లైన్‌పై ఆధారపడి ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంపులు పనిచేయాల్సి ఉంటుంది. 24 నెలల్లో 40 శాతం పనులు చేపట్టిన ఆధారంగా పనితీరును అంచనా వేస్తే మరో రెండేళ్లు గడిచినప్పటికీ అందుబాటులోకి వచ్చే అవకాశాలు లేవనే విషయంద్యోతకమవుతోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పులివెందుల వాటర్‌గ్రిడ్ సా..గుతోంది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి 1125 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ల ద్వారా 2,20,631 మందికి శుద్ధి జలాన్ని సరఫరా చేయాలి. రోజుకు 0.83 టిఎంసిల నీటిని పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు, చక్రాయపేట, వేంపల్లి, వేముల మండలాల పరిధిలోని 299 హ్యాబిటేషన్లకు సరఫరా చేయాల్సి ఉంది. మేఘా ఇంజినీరింగ్ సంస్థ 2021 మే 21న ఒప్పందం కుదుర్చుకుంది. 24 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈలెక్కన 2023 మే 21 తేదీ నుంచి 2,20,631 నుంచి 2051 నాటికి 5,36,821 మందికి 100 ఎల్‌పిసిడి ప్రకారం తాగునీటిని సరఫరా చేయాలి.

40 శాతం దాటని పనులు

పులివెందుల వాటర్‌గ్రిడ్ పథకం కాంట్రాక్టు గడువు ముగిసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ 40 శాతం పనులు పూర్తి చేయక పోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో 2024 మే 21 నాటికి కాంట్రాక్టు గడువును పొడిగించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు దశల వారీగా రూ.120 కోట్ల చెల్లింపులు చేసినట్లు సమాచారం. తాజాగా మరో రూ.తొమ్మిది కోట్ల చెల్లింపులకు బిల్లులు పెట్టడం గమనార్హం. పనులు జరిగిన తీరును పరిశీలిస్తే మరో రెండేళ్ల గడువు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయనే వాదన వినిపిస్తోంది.

పైప్‌లైన్ ఏర్పాటులో మీనమేషాలు

డిఐ పైప్‌లైన్ ఏర్పాటు చేయడంలో కాంట్రాక్టు సంస్థ మీనమేషాలు లెక్కిస్తోంది. టెండర్ కండిషన్ నిబంధనల మేరకు 288 కిలోమీటర్ల మేరకు డిఐ పైప్‌లైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. నిబంధనల మేరకు నిర్మించాల్సిన డిఐ పైప్‌లైన్ మార్కెట్‌లో రెట్టింపు ధర పలుకుతున్న నేపథ్యంలో జంకుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై కాంట్రాక్టు సంస్థను వెంటపడుతున్నప్పటికీ ఆశించిన స్పందన లేదనే వాదన వినిపిస్తోంది. డిఐ పైప్‌లైన్ ఏర్పాటుపై ఆధారపడి 1125 కిలో మీటర్ల హెచ్‌డిఎఫ్‌సి పైప్‌లైన్ల పనితీరు ఆధారపడి ఉంటుంది.

స్ట్రక్చర్ల నిర్మాణాలూ అంతే!

పులివెందుల వాటర్‌గ్రిడ్ నిర్మాణ పనుల్లో నాలుగు రకాల స్ట్రక్చర్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంది. ఇందులో జిఎల్‌ఆర్‌బిస్, ఒహెచ్ ఆర్‌బిఎస్, సంపులు, ఒహెచ్‌ఆర్ఎస్, జిఎల్‌ఎస్‌ఆర్ఎస్ అనే స్ట్రక్చర్లు కీలకమైనవి. ఇందులో 10 జిఎల్‌బి ఆర్ఎస్ స్ట్రక్చర్లకుగానూ ఆరింటిని పూర్తి చేయగా, మూడు ప్రోగ్రెస్ బాటలోనూ, ఒకటి గ్రౌండింగ్ దశలో ఉంది. ఆరు ఒహెచ్ బిఆర్ఎస్‌ల్లో ఐదింటిని పూర్తి చేసింది. ఒకటి ప్రోగ్రెస్‌లో ఉంది. వీటితోపాటు 11 సంపు నిర్మాణా లకుగానూ ఐదింటిని పూర్తి చేసింది. ఏడు ప్రోగ్రెస్‌లో ఒకటి గ్రౌండింగ్ దశలో కొనసాగుతోంది. తొమ్మిది జిఎల్‌ఎస్ఆర్ స్ట్రక్చర్లలో ఒకటి పూర్తి చేయగా, మరొకటి పూర్తి కాగా, ఏడు గ్రౌండింగ్ దశలో ఉండడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇందులో 260 కిలోమీటర్ల మేర డిఐ పైప్‌లైన్ నిర్మాణ పనులు, 642 హెచ్‌డిఎఫ్‌సి పైప్‌లైన్ నిర్మాణ పనులు పెండింగ్ బారిన పడిన నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది.

ఏడాది వ్యవధిలో పూర్తి

పులివెందుల వాటర్‌గ్రిడ్ పనుల్ని ఏడాది వ్యవధిలో పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఎస్ఇ మొదలుకుని కలెక్టర్ నుంచి సిఎంఒ కార్యాలయం వరకు మానిటరింగ్ చేయడం జరుగుతోందని, ఏడాది వ్యవధిలోపు పనులు పూర్తి చేసే దిశగా కసరత్తు చేస్తున్నాం.

- వీరన్న, ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్ఇ, కడప.

సమస్యలు పరిష్కరించాలని

మున్సిపల్ కార్మికుల బైక్ ర్యాలీ



స్కూటర్ ర్యాలీలో మున్సిపల్ ఫెడరేషన్ నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కడప నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కంచుపాటి తిరుపాలు, నగర అధ్యక్షులు సుంకర రవి మాట్లాడుతూ ప్రభుత్వం ఇంజినీరింగ్ కార్మికులకు జీవో సంఖ్య 07 ప్రకారం రూ.18,500 ఇవ్వాలని, స్కిల్డ్,సెమి స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం పర్మినెంట్ చెయ్యాలని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, సరెండర్ లీవులు, ఎన్‌క్యాష్‌మెంట్ గడువు దాటినా ప్రభుత్వం సంబంధం లేనట్లు వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్-19 విపత్తులో పనిచేస్తూ మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని పేర్కొన్నారు. జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కోవిడ్-19 అదనపు పారిశుద్ధ్య కార్మికులను ఆప్కాస్ పరిధిలో చేర్చాలని, మరణించిన రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉపాధి కల్పించాలని కోరారు. పర్మినెంట్ కార్మికుల సంబంధించి జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని, పండుగ, జాతీయ సెలవు దినాలు వర్తింపజేయాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కరించడంలో విఫల మయ్యారని వాపోయారు. కార్మికులు, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 24న పనులు నిలుపుదల చేసి చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ని పరిష్కారం చేసే దిశగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో రాబోవు రోజులలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఆనందరావు, నగర కమిటీ సభ్యులు సుంకర కిరణ, ఇమ్మానియేలు, ఆదాము, గార్లపాటి రవి, శివ పాల్గొన్నారు.

బద్వేలు : మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ సోమవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బద్వేలు మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్ర బాబు యూనియన్ పట్టణ అధ్యక్షుడు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, కోశాధికారి కాలువ శివకుమార్, కార్యదర్శి నాగరపు సత్తిరాజు, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్, పద్మిశెట్టి రామయ్య పాల్గొన్నారు.



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌డిఎం గిరిధర్

ఆర్థిక అవసరాలు తీర్చే పాలసీలు : ఎస్‌డిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

సమాజంలో ప్రతి కుటుంబానికీ వేర్వేరు ఆర్థిక అవసరాలు ఉంటాయని, అందుకు అనుగుణమైన పాలసీలు అందించడం ఎల్ఐసి విశిష్టత అని కడప డివిజన్ ఎస్‌డిఎం కె.గిరిధర్ అన్నారు. సోమవారం డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఎల్ఐసి ప్రచార రథాలని ఆయన మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఎల్ఐసి అందించే బీమా పథకాలని, చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ డివిజన్ పరిధిలో కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలలో 10 ప్రచార రథాలు నుంచి తిరుగుతాయని అన్నారు. కడప డివిజన్‌లోని 20 బ్రాంచ్ కార్యాలయాలు, 14 సాటిలైట్ కార్యాలయాల పరిధిలోని ప్రజలతో ఎల్ఐసి అధికారులు, ఏజెంట్లు ఈ సందర్భంగా మమేకమవుతారని అన్నారు. బీమా సదుపాయాలకు సంబంధించి ప్రజలు తమ సందేహాలు తీర్చుకోవచ్చన్నారు. కడప డివిజన్‌లో ధనవృద్ధి, జీవన్ కిరణ్ పాలసీలకు ప్రజల నుంచి స్పందన చాలా బాగుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ సేల్స్ శ్రీనివాస్, అధికారులు మహీధర్, గురునాథాచారి, వెంకటకృష్ణ, సాహెబ్ పీర్, వినోద్ పాల్గొన్నారు.



సాయి హర్షితను సన్మానిస్తున్న కళాశాల ఎమ్‌డి చంద్రబాబురెడ్డి

సాయి హర్షితకు సన్మానం


ప్రజాశక్తి -కడప అర్బన్

ఇటీవల విడుదలైన సర్వీస్ కమిషన్ ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన కెఎల్‌ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి వంకం సాయి హర్షితను కళాశాల యాజమాన్యం సోమవారం సత్కరించింది. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ 2017-21 సంవత్సరంలో కెఎల్‌ఎం కళాశాలలో విద్యను అభ్యసించిందని పేర్కొన్నారు. పట్టుదలతో ఉద్యోగం సాధించడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. రత్నమ్మ మాట్లాడుతూ మరింత కష్టపడి ఐఎఎస్ సాధించాలని పిలుపునిచ్చారు. ఇసిఇ విభాగ అధిపతి డాక్టర్ పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సాయి హరిత డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ దేవానంద్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కడప : కువైట్‌లోని మాలియా ప్రాంతంలో, కువైట్ జయహో జగన్‌టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో కమలాపురం శాసన సభ్యులు పి .రవీంద్ర నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలియ చేసినారు కార్యక్రమంలో ఎం. రఫీఖ్ ఖాన్, షేక్ ఇమ్రాన్ బాషా, ఆఫ్వాన్, బాషా పాల్గొన్నారు.

సిఎంను కలిసిన ఎన్‌జిఒ నాయకులు



ముఖ్యమంత్రికి బొకే అందజేస్తున్న ఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

ప్రజాశక్తి - కడప అర్బన్

విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన ఏపీ ఎన్జీవో 21వ రాష్ట్ర మహాసభలకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, కార్యదర్శి డి. రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు బొకే అందజేశారు.

25న జాతీయ సదస్సు : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి- కడప అర్బన్

రోజూ రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం సమస్యపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరవిస్తూ 'నిరుద్యోగం - పరిష్కార మార్గాలు' అనే అంశం పై ఈనెల 25 న విజయవాడలో జాతీయ సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తారని ప్రతి ఒక్క నిరుద్యోగి పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ సదస్సు కరపత్రాలను పాత బస్టాండ్ జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించారు. ప్రయివేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ గద్దలైన అదానీ,అంబానీకి దొచిపెడుతున్నడన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టాడని విమర్శించారు.సదస్సుకు రాజ్యసభ సభ్యులు, డివైఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు రహీం, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, డి.ఎం. ఓబులేసు పాల్గొన్నారు.

28న తెలుగు భాషా పురస్కారాలు

ప్రజాశక్తి కడప అర్బన్

వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా వికాసానికి విశేష కృషి చేసిన ఐదుగురికి తెలుగు భాషా రత్నలి పురస్కారాలను ఈనెల 28న ప్రదానం చేస్తున్నట్లు ప్రముఖ సాహితీవేత్త, భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగ పెంట హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా వికాస ఉద్యమం, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలు ఇస్తారన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలోని భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే సభలో డాక్టర్‌వెల్లాల వేంకటేశ్వరాచారి డి.కె.చదువులబాబు, కుందారపు గురుమూర్తి, రేనాటి వేంకటసుబ్బయ్య, పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి అవార్డులు ఇస్తామని పేర్కొన్నారు.

రచయితల పాత్ర కీలకం

ప్రజాశక్తి- కడప అర్బన్

సమాజ నిర్మాణానికి రచయితలు తమ కలాలను ఖడ్గాలుగా ఝలిపిస్తూ బలమైన ప్రజాస్వామ్య రూపకల్పన కోసం శ్రమిస్తున్నారని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వరరెడ్డి అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో అభ్యుదయ రచయితల సంఘం అఖిలభారత మహాసభలలో అరసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష వర్గసభ్యులు ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర్‌రెడ్డి 'రోల్ ఆఫ్ లిటరేచర్ బిల్డింగ్ ఇన్ బిల్డింగ్ ఏ బెటర్ సొసైటీ' అనే అంశంపై ప్రసంగించారు. సాహిత్యం సమాజ ఆవరణాన్ని కాపాడే ఆయుధంలా, పని ముట్టులా పనిచేస్తుందని తెలిపారు. సాహిత్య కళ విస్తృతమైన భావనా పరిధులను కలిగి, యావత్ సమాజ స్వరూపాన్ని, అవసరాన్ని మార్పును ప్రతిధ్వనిస్తోందని పేర్కొన్నారు. వర్తమానం కంటే మెరుగైన ప్రజాస్వామ్యాన్ని, సామాజిక జీవితాన్ని కోరి, మార్పు కోసం తపించేవారే నిజమైన రచయితలన్నారు. వర్తమాన సమాజంలోని స్థితి గతులను అర్థం చేసుకొని, తక్షణం మారాల్సిన అంశాలను సాహిత్య ఎజెండాలుగా మార్చుకొని ఆధునిక రచయితలు వారి రచనలు చేస్తు న్నారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందే మార్క్స్, ఎంగెల్స్ ప్రభావంతో ప్రారంభమైన అభ్యుదయ సాహిత్యోద్యమం వర్గ దృక్పథంతో సాహితీ సృష్టికి నడుం బిగించిందని స్పష్టంచేశారు. పీడిత, తాడిత, శ్రామికుల పక్షాన నిలబడి అండదండలను అందించింది అభ్యుదయ సాహిత్యమన్నారు.

వైసిపి విజయానికి కృషి చేద్దాం

ప్రజాశక్తి - కడప

2024 ఎన్నికల్లో వైసిపిని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు, మన జగనన్నను ముఖ్యమంత్రి ని చేసుకునేలా మనందరం కలసికట్టుగా కృషి చేద్దాం అని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ సురేష్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం కడప నగరంలోని నూర్జహాన్ కల్యాణ మండపంలో మా నమ్మకం నువ్వే జగన్ అన్న సమావేశం, జెసిఎస్ నమోదు శిబిరం కార్యక్రమ నిర్వహించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జెసిఎష్ కన్వీనర్లకుదిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో చల్ల మధుసూదన్ రెడ్డి, పోతుల శివారెడ్డి, నగర అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, డిప్యూటీ మేయర్ ముంతాజ్, జే సి ఎస్ మండల కన్వీనర్లు షఫీ, మల్లికార్జున, రామ్ లక్ష్మణ్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, పాక సురేష్, నాయకులు అఫ్జల్ ఖాన్, హఫీజుల్లా, జమాల్‌వలి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ ద్వారా 'అమెజాన్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' అనే అంశంపై వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దాదాపు నాలుగు వందల మంది దేశ విదేశా లకు చెందిన అధ్యాపకులు విద్యార్థులకు ఈనెల 25 వరకు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తారన్నారు. అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి- కడప అర్బన్

దేశంలోని ప్రతి ఒక్కరూ సంతోషం కలిగి సోదర భావంతో జీవించాలని ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎం.డి. ప్రసాద్ రావు కోరారు. సోమవారం ఆరోగ్య మాత పుణ్యక్షేత్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న కడప క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమాలు, అల్లర్లు, హింసకాండలు సమసి పోవాలని, ఆ ప్రాంతంలో శాంతి సంతోషంగా జీవించాలని ఆశిస్తూ శాంతి ర్యాలీని నిర్వహించనున్నామని చెప్పారు. నిరసన ర్యాలీలో క్రైస్తవులతో పాటు ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సిఎస్ఐ సెంట్రల్ చర్చి నుంచి శాంతి ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. సమావేశంలో సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్, ఫాదర్ బాల సుందరం పాల్గొన్నారు.

ఓటరు సర్వేను బాధ్యతగా చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ, ఓటరు నమోదు జాబితా 2024కు సంబంధించి జిల్లాలో చేపడుతున్న ఇంటింటి సర్వేని బాధ్యతగా నిర్వహించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి 'ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమ-2024'కి సంబంధించి ఇంటింటి పరిశీలనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌పై జెసి గణేష్ కుమార్, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లతో కలిసి ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేని జాగ్రత్తగా చేపట్టాలని, నిర్దేశించిన ఆగస్టు 21 గడువు ముగిసిం మరో నాలుగైదు రోజుల పాటు ఇంటింటి సర్వేని కొనసాగించి యాప్‌లో వివరాలను సక్రమంగా అప్ లోడ్ చేయాలన్నారు. బిఎల్ఎలకు ఎటువంటి సందేహాలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వీలైనంత మేరకు కుటుంబమంతా ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, అన్ని మండలాల తహశీల్దార్లు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి, సేకరణ పెంచాలి

జిల్లాలో పాల ఉత్పత్తిని, పాల సేకరణను పెంపొందించాలని పాడి రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా పాడి పరిశ్రమ రంగాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జగనన్న పాల వెల్లువ నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని మండలాలతో పాటు, పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె మండలాల పరిధిలో ఇప్పటి వరకు నిర్వహణలో ఉన్న, విస్తరణ చేపట్టిన గ్రామాలలో పాల ఉత్పత్తి దారుల నుండి పాల సేకరణ ప్రక్రియను పెంపొందించాలన్నారు. ఒక్కో సంఘం నుండి 50 లీటర్లకు పైగా పాల సేకరణ జరగాలన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఎంపిడివోలు, మెంటర్లు, ఆర్ఐసి., ఎపిడిడిసిఎఫ్ వారు పూర్తి బాధ్యతతో కార్యాచరణ చేపట్టాలన్నారు.

గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న జగనన్న గృహాలను వేగవంతం చేసి నిర్మాణాల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ వి. విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల నుంచి ఆర్‌డిఒలు ధర్మచంద్రారెడ్డి, వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

28న బద్వేల్‌లో భూమికోసం సదస్సు

వ్య.కా.స జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్య.కా.స నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి. కోడూరు, గోపవరం, అట్లూరు, బి.మఠం, మైదుకూరు మండలాలలో ప్రభుత్వ బంజరు భూములు విస్తారంగా ఉన్నాయని అర్హులైన దళితులు, పేదలకు సమగ్ర భూపంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనె 28న బద్వేల్ ఎన్జీవోహోమ్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివకుమార్, అన్వేష్ తెలిపారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో భూమి కోసం బద్వేల్ రెవెన్యూ సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదస్సుకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, జిల్లా భూపోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి.నారాయణ హాజరవుతారని తెలిపారు. జెడ్‌హెచ్‌డిసి కింద ప్రభుత్వం టి.చల్లగిరిగల, మడకవారిపల్లె నంద్యాలంపేట, ముత్తుకూరు రెవెన్యూ గ్రామాలలో దళిత కుటుంబాలకు ప్రభుత్వ భూములు 40 ఏళ్ల కిందట ఇచ్చిందని చెప్పారు. అప్పటినుంచి జిల్లాఎస్సీ కార్పొరేషన్ వారికి పన్ను కడుతున్నారే తప్ప వారికి రైతు భరోసా, బ్యాంక్‌లలో పంట రణాలు, నష్టపరిహారం, వడ్డీ మాఫీ తదితర సౌకర్యాలు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. వారందరికీ అసైన్మెంట్ కమిటీలో పట్టాలు మంజూరు చేసి ఆన్‌లైన్‌లో పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోపవరం మండలం పిపి కుంట పరిధిలో దాదాపు పది గ్రామాలలో సోమశిల ప్రాజెక్టు ముంపు వాసులు ఏళ్ల తరబడి ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వటం లేదని చెప్పారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీవోకి దరఖాస్తులు పెట్టి 90 రోజులైనా ఇప్పటికీ ఇంటి స్థలాలు మంజూరు చేయ లేదని తెలిపారు. వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సుకు బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామీణ పేదలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి. వెంకటేష్, ఎస్. వీరయ్య, గురువయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోవిందు, రాయప్ప పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థను అరికట్టాలి : సిఐటియు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మనోహర్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో దళారీ వ్యవస్థను అరికట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ కోరారు. సోమవారం కలెక్టర్ విజయ రామరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వాహనాల అనుమతి కోసం నేరుగా కార్యాలయానికి వెళితే నానా రకాల నామ్స్ చెబుతూ ఇబ్బందుల గురి చేస్తున్నారని పేర్కొన్నారు. డిటిసి 68 మందికి కోడ్ ఇచ్చారని, కోడ్ ఉంటే ఎలాంటి నామ్స్ లేకుండా వెంటనే అనుమతులు ఇస్తారని తెలిపారు. పాఠశాల కొత్త బస్సుకు అదనంగా రూ.5వేలు తీసుకుంటున్నారని చెప్పారు. వీటిపై విచారణ నిర్వహించి దళారీ వ్యవస్థ లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

మృత్యుంజయ కుంటలో రోడ్డు సౌకర్యం కల్పించాలని కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ కు మనోహర్ వినతిపత్రం అందజేశారు. సూర్య హాస్పిటల్ రోడ్డు పక్క సందులో రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

రాజారెడ్డి హత్య కేసు సిఐడికి అప్పగించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పూజ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత రాజారెడ్డి హత్య కేసును సిఐడికి అప్పగించాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూ రోడ్‌లోని తన కార్యాలయంలో సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ రాజారెడ్డి హత్య కేసులో మరి కొంతమంది హస్తముంద న్నారు. హడా వుడిగా పోస్టుమార్టం నిర్వహించి మాఫీ చేయాలనుకున్నా రని, పూజ ఇంటర్నేష నల్ స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ పరిచయాలను ఉప యోగించుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి కలెక్టర్ ద్వారా రీ పోస్టుమార్టం ఆదేశించడం వల్ల హత్య చేసినట్లు రుజువైందన్నారు. అంతేకానీ పోలీసులకు అనుమానం వచ్చి రీ పోస్టుమార్టం చేయలేదన్నారు. రాజారెడ్డి కుటుంబ సభ్యు లే కాకుండా మరికొంతమంది హస్తం కూడా ఉన్నట్లు సిఐడి విచారణ చేస్తే వాస్తవాలు వెళ్లడవుతాయన్నారు. ఉప ఎన్నికలతోనే వైసిపి పతనం ప్రారం భమైందన్నారు. అనేకచోట్ల టిడిపి వైపు ప్రజలు ఉన్నారన్నారు. కొత్తపల్లి పంచా యతీలో ఇరు వర్గాల వైసిపి నాయకులు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టా రని, అక్కడ వైసిపి రెబల్ అభ్యర్థి గెలవడంతో ఎమ్మెల్యే కంగుతిన్నారన్నారు. కొత్తపల్లి పంచాయతీలో తాము ఎవరికీ మద్దతు ఇవ్వలేదని, వారు ఏమైనా మా పార్టీ వారా అని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గర్వపూరితమైన మాటలు లేకుండా ప్రజాపాలన కొనసాగించాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అమీర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

రూ.80 లక్షలతో గోశాల : ఒఎస్‌డి

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలో వెలసిన గండి క్షేత్రం సమీపంలో ఉన్న అద్దాలమర్రి క్రాస్ వద్ద నాలుగు ఎకరాల్లో దాదాపు రూ.80 లక్షలతో గోశాల నిర్మిస్తున్నట్లు ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు సోమవారం ఒఎస్‌డి, వేంపల్లె జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఒఎస్‌డి మాట్లాడుతూ గోశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో గండి దేవస్థానం ఇఒ అలవలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ పినుబోలు రాఘవేంద్ర ప్రసాద్, ఎంపిపి మాధవిబాలకృష్ణ, ఎంపిడిఒ శివారెడ్డి, తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, గండి దేవస్థాన కమిటీ మెంబర్లు, లోమడ రామానుజన్‌రెడ్డి, అనసూయమ్మ, అంకాల్ రెడ్డి, ఎంపిటిసి శాంతమ్మ, సర్పంచు నరసింహులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

రెచ్చగొట్టే మాటలు తగవు

ప్రజాశక్తి - కొండాపురం

రాజకీయ విమర్శలు చేయాలంటే చేసుకోండి కానీ.. సున్నితమైన కులం, మతం విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడి రెడ్ల కులాన్ని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు వై.సురేంద్రరెడ్డి హెచ్చరించారు. నరసాపురం ఎంపి రఘు రామ కృష్ణమరాజు వ్యాఖ్య లకు సోమవారం ఆయన స్పందిస్తూ.. మీకంటే ముందుగా ఎందరో రెడ్డి కులస్తులు రాజకీయాలు చేశారన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి వంటివారు ఏనాడు కులాల మధ్య వైషమ్యాలు సృష్టించలేదన్నారు. కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టడం సరికాదన్నారు. మీరు ఇలాగే టివి డిబేట్లు చేస్తుంటే కాపు కులంలోని రెడ్లు చేతులు ముడుచుకొని కూర్చోరని హెచ్చరి స్తున్నామన్నారు. రాయలసీమలో దాదాపు 30 లక్షల మందికిపైగా కాపులుగా పిలవబడుతున్న రెడ్లు ఉన్నారన్నారు. రాజకీయం చేసేటప్పుడు వ్యక్తిగత విమర్శలు చేసుకోండి అంతేగాని కులం పేరుతో ఇలా వాగితే తగిన సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు. రాయలసీమ కాపుల మనో భావాలను కించపరిస్తే ఊరుకునేది లేదన్నారు. మహానేత వైయస్ కుటుంబాన్ని విమర్శించే అంతటివాడివా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ జాతీయ కన్వీనర్ రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటెద్దు రామలింగారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

ఖరీఫ్ సాగు.. కష్టమేనా..!

ప్రజాశక్తి - చాపాడు

శ్రీశైలం జలాశయానికి వరద నీరు క్రమంగా తగ్గుతూ వస్తూ ఉండడతో ఈ ఏడాది కెసి కెనాల్ పరిధిలో ఖరీఫ్ సాగు కష్టమేనా అని రైతుల్లో ఆందోళన నెలకొంది. వరి సాగు రైతుల ఆశలు తగ్గిపోతున్నాయి. పంటల సాగుకు సమాయత్తమై ప్రస్తుతం వెనకడుగు వేస్తున్నారు. వరిసాగు కోసం ముందుగా సేంద్రియ ఎరువుగా ఉపయోగించే పచ్చి రొట్ట ఎరువులైన జీలగ, జనుమును తమ పొలంలో రైతులు వేశారు. వరి వంగడాలను కూడా రైతులు సేకరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరిసాగుపై రైతులు పునరాలోచిస్తున్నారు. గత ఏడాది జులై రెండవ వారానికి శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది. దీంతో ఆగస్టు మెదటి వారంలో కెసి కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది ఎగువ ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఆగస్టు మెదటి వారంలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల్లో కురుసిన వర్షాల వల్ల నీటిమట్టం పెరుగుతూ వచ్చి ప్రస్తుతం ఆగిపోయింది. ఈ నెల చివరకు ఆల్మట్టి, జూరాల ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నీరు చేరితే శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి ప్రవాహం పెరుగుతుందని రైతులు అంచనాలు వేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 820 అడుగులు మాత్రమే ఉంది. 884 అడుగులు చేరితే మాత్రమే వరి పంటకు నీరు విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. ఎగువ నుండి నీటి ప్రవాహం అధికంగా ఉంటే ఆగస్టు చివరి వారంలోనైనా కెసి కాలువకు తప్పక నీరు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కుందూ, పెన్నా పరిధిలో ఇప్పటికే రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై విత్తనాలు, ఎరువులు సేకరించే పనిలో పడ్డారు. సకాలంలో నీరు విడుదలైతే కెసి, కుందూ పరిధిలో మండల వ్యాప్తంగా 16వేల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో ఆరుతడి పంటలైన మినుము, మెక్క జొన్న, పొద్దుతిరుగుడు వంటి పంటల సాగుకు ఆసక్తి కనబరుస్తారు. ఆ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


సాగులో ఉన్న పచిరొట్టగా ఉపయోగించే జీలుగ

'గంగవరం' అంటేనే నమ్మకం


మైలవరం చేనేత కార్మికులతో గంగవరం శేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

2019 ఎన్నికల్లో జమ్మలమడుగు నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి సుధీర్‌రెడ్డి గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన వ్యక్తి గంగవరం శేఖర్‌రెడ్డి. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గెలుపు అనంతరం జరిగిన కొన్ని పరిణామాల వల్ల ఆయన ఎమ్మెల్యేకు, వైసిపికి దూరంగా ఉంటూ.. శేఖర్‌రెడ్డి తన సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఆ క్రమంలోనే నియోజకవర్గంలోని మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన దాదాపు 50 చేనేత కుటుంబాలు సోమవారం ఎర్రగుంట్లలోని గంగవరం కార్యాలయంలో ఆయన వర్గంలో చేరారు. చేనేత కార్మికుల కష్టాల గురించి ఎమ్మెల్యేకు పలుమార్లు వివరించినా పట్టించుకోలేదని, గంగవరం శేఖర్‌రెడ్డి అండగా నిలుస్తాడనే నమ్మకంతోనే ఆయన వర్గంలో చేరుతున్నామని చేనేత కార్మికులు తెలిపారు. శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులకు నెలలో సగం పని దినాలు మాత్రమే దొరుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 20ఏళ్లుగా కూలి రేట్లు కూడా పెరగలేదని, బయట పెరిగిన నిత్యావసర ధరలతో వారి బతుకు భారంగా మారిందన్నారు. ముడి సరుకులు ప్రభుత్వమే తక్కువ ధరలకు అందించి, ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఏడాది పొడవునా పని కల్పించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేతలపై ఉన్న జిఎస్‌టిని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వర్గీయులు బోగస్ సొసైటీలు ఏర్పాటు చేసి దోచుకుంటున్నారని శేఖర్‌రెడ్డి ఆరోపించారు. వీటివల్ల కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. చేనేతలకు మేలు కలిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఉద్యమానికైనా సిద్ధమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గొరిగె కొండప్ప, జివి రమణ, వేణుగోపాల్, వెంకటేష్, వీరభద్రుడు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై టిడిపి వ్యాఖ్యలు సరికాదు : ఎంపిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఈనెల 19న జరిగిన కొత్తపల్లె పంచాయతీ 13వ వార్డు ఉప ఎన్నికలో వైసిపి రెబల్ అభ్యర్థి కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి విజయం సాధిస్తే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తూ, టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవడం హాస్యా స్పదంగా ఉందని ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు 13వ వార్డుకు అభ్యర్థిని నిలుపగా.. పార్టీకి ద్రోహం చేస్తూ సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తన కుమారుడిని రెబెల్ అభ్యర్థిగా పోటీలో నిలపడం పార్టీని ధిక్కరించడమేనని తెలిపారు. అంతేకాక ప్రత్యర్థి నాయకులతో చేతులు కలిపిన శివచంద్రారెడ్డి వారి ఓటు నోటుతో సాధించిన విజయాన్ని దివంగత సిఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి అంకితం చేస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అర్ధరాత్రి 12 నుండి నాలుగు గంటల లోపల టిడిపి నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,సూర్యనారాయణరెడ్డి గంప గుత్తగా ఒక్కో కుటుంబానికి రూ.70 వేల నుండి లక్ష రూపాయలు పంపిణీ వ్యవహారం నడిపి విజయం సాధించారన్నారు. ఈ విజ యాన్ని అంకితం చేయాల్సింది చంద్రబాబుకు, లోకేష్‌కు అని ఎద్దేవా చేశారు. ఓటమిని చూసి భయపడే వ్యక్తిత్వం రాచమల్లుది కాదన్నారు. రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవలో ప్రజల మన్న నలను పొందే నాయకుడని ఎంపిపి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 41 వార్డులకుగానూ 40 వార్డులు ఏకపక్షంగా విజయం సాధించిన ఘనత రాచమల్లుకే దక్కుతుందన్నారు. ప్రవీణ్ సొంత వార్డులో విజయాన్ని అందుకున్న పార్టీ వైసిపి అని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఓటుకు నోటు పంపిణీ చేయకుండా పోటీలో పాల్గొనేం దుకు వైసిపి సిద్ధమని, అందుకు టిడిపి సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇకనైనా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీగా సూచనలు అందించి సహకరించాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 13వ వార్డు అభ్యర్థి పేరం బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి శేఖర్ యాదవ్

కార్మికులను క్రమబద్ధీకరించాలి


మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులతోపాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు దాసరి. విజయ్, దాసు కోరారు. స్థానిక ఎన్జీవో హోం కార్యాలయంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తున్నా సిం పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి రాకముందు జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా ఈనెల 23న చలో విజయవాడ, 24న సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే నిరవధిక సమ్మె చేసేదానికైనా వెనకాడబోమని వారు తెలిపారు. పనికితగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్ రద్దు చేయాలని ,నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆదామ్, రాజు, దివాకర్, పాములేటి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ట్రెజరర్ శివ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెలలు 24న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రొద్దుటూరు మున్సిపల్ యూనియన్ పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మన్ పిలుపునిచ్చారు. స్థానిక 33, 34డివిజన్ సచివాలయ కార్మికుల వద్ద సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23న రాత్రి 9గంటలకు ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ చేరుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులనందర్నీ క్రమబద్ధీకరించాలని, పనికితగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.


గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సాల్మన్

ప్రజల వద్దకే పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తెచ్చిందని ఎమ్మెల్యే ఎస్. రఘు రామిరెడ్డి అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం, భుమాయపల్లె గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వానికి వైసిపి ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు వివరించారు. సిఎం జగన్ ఏర్పాటు చేసిన సచివాలయం, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిందన్నారు. గ్రామాల్లో తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైసిపి నాయకులు బిఎల్ రఘురామయ్య, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - లింగాల

రైతులు తమ పంటలను తప్పక నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రమేష్ సూచించారు. మండలంలోని పెద్దకుడాల, కామసముద్రం రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 2023 ఖరీఫ్ పంటల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. వేరుశనగ, పత్తి పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. పంట నమోదు చేయించుకొనకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఇతరత్రా అందవని ఆయన రైతులకు వివరించారు.


పత్తి పంట నమోదును పరిశీలిస్తున్న ఎఒ రమేష్

శుభ్రత కచ్చితంగా పాటించాలి

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పులివెందుల పురపాలక పరిధిలోని ప్రతి హోటల్‌లో పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి యజమానులకు సూచించారు. పురపాలక అధికారులతో కలిసి సోమవారం ఆయన స్థానిక పలు హోటళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హోటళ్లల్లో నాణ్యమైన పదార్థాలను ప్రజలకు అందించాలన్నారు. ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. క్లాత్‌సంచులనే వాడాలన్నారు. సచివాలయ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు


హోటల్‌ను తనిఖీ చేస్తున్న కమిషనర్ నరసింహారెడ్డి

ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. స్థానిక బాకరాపురంలో సోమవారం వారు కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిపి పర్యటించారు. ఈ సందర్భంగా దినేష్ మెడికల్ సెంటర్ వద్ద నూతనంగా ఇళ్లు నిర్మించుకున్న యజమానులు కొత్త నీటి సరఫరా పైప్‌లైన్ వేయాలని కోరగా, వెంటనే వారు మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న చైర్మన్, వైస్ చైర్మన్

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - లింగాల

లింగాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో మూడో విడత ప్రవేశాల నిమిత్తం దర ఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శాంతయ్య తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 27 రాత్రి 11 గంటలలోపు వెబ్‌సైట్ ఐటిఐ.ఎపి.గవర్నమెంట్.ఇన్‌లో రిజిష్టర్ చేసుకోవాలన్నారు. అనంతరం 28న ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-వీరబల్లి

తాగునీటి సమస్యను పరిష్కరించాలని గుర్రప్పగారిపల్లి పంచాయతీ కొత్త వడ్డేపల్లి గ్రామస్తులు సోమవారం మాజీ ఎంపిపి విజయ భాస్కరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆయన వెంటనే స్పందించి మంచినీటి సమస్య తీర్చుటకు వెంటనే కృషి చేస్తానని వారికి హామీనిచ్చారు. అనంతరం విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహర్తిని తీర్చేందుకు రోళ్ళమ డుగు నుంచి తాగునీటిని తీసుకవస్తామన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణయ్యను పిలిచి నీటి సమస్యను వెంటనే తీర్చాలని, నీటి కోసం పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వాలన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

మండలంలోని రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బి.మఠం మండలం లింగాలదిన్నెపల్లె గ్రామానికి చెందిన జింక నరసింహులు (58) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఒక దానికి ఒకటి ఢీకొన్నాయి. అటుగా వెళుతున్న ట్రాక్టర్ బైకును ఓవర్ టేక్ చేసే సందర్భంలో ఎదురుగా వస్తున్న బైక్ కనిపించకపోవడంతో ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో పెద్ద కప్పలపల్లె మాజీ సర్పంచు పి.పుల్లయ్య, పాయలకుంట్లకు చెందిన మరో యువకుడు గాయాలపాలయ్యారు. వీరిని 108లో పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



ప్రమాదంలో మృతి చెందిన జింక నరసింహులు

జూదరుల అరెస్టు, నగదు స్వాధీనం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్.కె రోషన్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బలపనూరులో జూదమాడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.4,200 నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని కోర్టుకు హాజరుపరిచామన్నారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న తమ దృష్టికి తేవాలని ఎస్ఐ ప్రజలను కోరారు.

లింగాల : మండల పరిధిలోని గుణకనపల్లె, లింగాల గ్రామాల్లో సోమవారం ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. గురుకులపల్లె గ్రామంలో ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.2,600 స్వాధీనం చేసుకున్నామన్నారు. మండల కేంద్రంలో జూదమాడుతున్న పదిమందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5,400 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


సింహాద్రిపురం : మాట్లాడుతున్న ఎస్ఐ ఎస్‌కె రోషన్

మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి సుడిగాలి పర్యటన


కర్నాటి కుటుంబ సభ్యులతో చర్చిస్తున్న రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట

మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రారెడ్డి (బిటెక్ రవి) సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండల ఇన్‌చార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇసుక చింతలపల్లె మాజీ ఎంపిటిసి కర్నాటి భాగ్యమ్మ, కర్నాటి రేవతిరెడ్డి, కర్ణాటక గంగిరెడ్డి కుటుంబ సభ్యులతో కొంతసేపు చర్చించారు. అనంతరం కుప్పం గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుప్పం తండా గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోమటిపేట గ్రామంలో లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పట్టం అశోక్‌కుమార్, శంకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బాలే రామాంజల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సుబ్బయ్య, బ్యాటీపల్లె అమర్నాథ్, కుప్పం సుబ్బారెడ్డితోపాటు టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆస్తి, నీటి పన్నులు సచివాలయంలోనే చెల్లించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పురపాలకకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకనుంచి సచివాలయంలోనే ఆస్తి, నీటి, ఇతర పన్నులు చెల్లించాలని కమిషనర్ వివి నరసింహారెడ్డి తెలిపారు. పాత శ్రీరామ హాల్ రోడ్డులోని పన్నులు కట్టేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్‌ను మూసేసి, పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. ప్రజలు వారి సచివాలయంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

సిడబ్ల్యుసి సభ్యుల ఎన్నిక హర్షణీయం

పుల్లంపేట : జాతీయ కాంగ్రెస్ పార్టీలో సిడబ్ల్యుసి సభ్యులుగా ఎన్.రఘు వీరారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా పల్లంరాజు, శాశ్విత ఆహ్వానితులుగా కొప్పులరాజు, టి. సుబ్బరామిరెడ్డిలను ఎన్నుకోవడం హర్షణీయమని పిసిసి ఎస్‌సిసెల్ కన్వీనర్ ఎన్.శాంతయ్య , నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోసాలదేవి పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి సిడబ్ల్యుసి కార్యవర్గంలో తెలుగువారికి అత్యధిక స్థానాలను రావడానికి కృషిచేసిన పిసిసి ప్రెసిడెంట్ గిడుగు రుద్ర రాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే 2024 ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసుకునేందుకు నాయ కులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతటకే అవి వస్తాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు రాణి, సలోమి, కళావతి, కోటేశ్వరమ్మ, శివకృష్ణ, సిగమాలరవి పాల్గొన్నారు.

మాజీ మంత్రి బ్రహ్మయ్య సేవలు మరవలేనివి

ప్రజాశక్తి-వీరబల్లి

మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య సేవలు మరువలేనివని టిడిపి మండలాధ్యక్షులు యం. భానుగోపాల్‌రాజు, టిడిపి మండల సీనియర్ నాయకులు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డిలు కొనియాడారు. సోమవారం వీరబల్లి మండల కేంద్రంలో పసుపులేటి బ్రహ్మయ్య అభిమానులు, టిడిపి ఆధ్వర్యంలో పసుపులేటి బ్రహ్మయ్య నాలుగవ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రహ్మయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పసు పులేటి బ్రహ్మయ్య ఎమ్మెల్యేగా, మంత్రిగాపని చేసి నియోజకవర్గంలో ఎన్నో సేవలు చేసి పేద, మధ్య తరగతి ప్రజల అభిమానాన్ని చురకొన్నారని గుర్తు చేశారు. పసుపులేటి ఫౌండేషన్ మెమోరి యల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్ర మాలు చేశారన్నారు. టిడిపి కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయన ముందుండి అంకిత భావంతో పని చేసి టిడిపి అభివృద్ధి కోసం పని చేసి ఎల్లవేళలా టిడిపి కార్యక ర్తలకు అందుబాటులో ఉంటూ వచ్చారని అలాంటి నేతను కోల్పోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజినేయులురెడ్డి, ప్రసాద్‌రాజు, విఆర్‌డిఎస్ ఛైర్మెన్ సురేంద్రా రెడ్డి, తుమ్మల రమేష్, నేతి రమేష్ బాబు, రామక్రిష్ణమరాజు, నాగప్ప నాయుడు, ఐటిడిపి నేతలు వినయ్‌కుమార్, పవన్‌కుమార్, మాతంగి రవికుమార్, నర్సింహులు, లకార్యకర్తలు పాల్గొన్నారు.